*చీకట్లో మిణుగురుల్లా మెరిసే కోర్కెల కోసం అచ్చమైన ప్రేమ వెన్నెలను పోగొట్టు కున్న జీవితం యెంత విషాదం !*

## "నాన్నా! తొందరగా వచ్చెయ్యి."

కుక్కిమంచంలో పడుకుని తండ్రికోసం ఎదురు చూస్తువ్న గిరి నూటవొకటోసా రనుకున్నాడు.

ఇంటి కప్పులోని గూడునుంచి పిచ్చుక పిల్లల కిచకిచ శబ్దాలు విన్పించేయి. ఎక్కడెక్కడో తిరిగి తల్లి పక్షి ఆవురావురు మంటున్న పిల్లలకు ఆహారం తెచ్చి పెడుతున్నది. ఆహారం చాలక పిచ్చుక పిల్లలు గొడవ చేస్తుంటే, మళ్ళీ తీసుకురావడానికి తుర్రుమంటున్నది తల్లి పిచ్చుక.

మెరిసే కళ్ళతో ఆ గూడువైపే చూస్తూ పడుకున్నాడు.

నాన్న తన కోసం ఏం తీసుకువస్తు న్నాడో ?

కాళ్ళున్నట్లయితే బాగుండేది ! ఏటి దగ్గరకెళ్ళి ఇసుకలో గంతులేస్తూ నాన్న కోసం యెదురుచూస్తూ వుండొచ్చు. ఏటి ఇసుకలో తను ఏరి దాచిపెట్టుకున్న గవ్వలు నాన్నకి చూపించవొచ్చు ! తన కిప్పుడు కాళ్ళు లేవు....

నెల రోజుల క్రితం వరకూ లేగ దూడలా ఆరేళ్ళ గిరి గంతులేస్తూవుండే వాడు. కదిలిపోతున్న బండిచక్రం మీదుగా బండెక్కబోయి కాలుజారి బండిచక్రం కిందే గిరి కాళ్ళు పడి పచ్చడయ్యాయి. ఆ బండి యజమానే గిరిని గుంటూరు జనరల్ హాస్పిటల్లో వైద్యం చేయించి వూరికి తీసుకువచ్చేసేడు

కాళ్ళుపోయాయని గిరికి పెద్దగా బాధ లేదు. తనకి కాళ్ళు పోయాయని తెలిస్తే తనను చూడడానికి తండ్రి తప్పకుండా వస్తాడనే వాడి ఆశ.

తండ్రి వొస్తే అమ్మ పనిచేసి తెచ్చే చద్దన్నం తినే గొడవే లేదు. అమ్మ యింట్లోనే వుండి వేడన్నం వండిపెడు తుంది. నాన్న జిలేబీలు తెస్తాడు.. కొత్త బట్టలు తెస్తాడు.. బెజవాడ తిరిగి వెళ్ళే టప్పుడు పది పైసలిస్తాడు తనకి - చెల్లెలికి. జీడీలు కొనుక్కోవొచ్చు.

నాన్న ఎప్పుడూ యింట్లోనే వుండిపో కూడదూ ?

నాన్న యింట్లోనే వుంటే ఎంత బాగుం టుంది ? బెజవాడలో వున్న పిన్ని. తమ్ముళ్ళ దగ్గరే నాన్న ఎక్కువరోజు లుంటాడు. తమ్ముళ్ళే అదృష్టవంతులు!.


బెజవాడ తనెప్పుడూ చూళ్ళేదు. తనని కూడా తీసికెళ్ళమని నాన్నని అడగాలి.

పాచి వూడుస్తూ గిరి పడుకున్న మంచం దగ్గరి కొచ్చింది చంద్రమ్మ.

చంద్రమ్మకి పాతికేళ్ళు వుంటాయి. మనిషి నిండుగా ఆకర్షణీయంగా వుంటుంది. గుండ్రటి మొహం - కళ్ళలో లోతులు తెలుసుకోలేని గంభీరత - వొంపులు తిరిగిన పెదవులు - అందమైనది కాబట్టే డబ్బు ఖర్చయినా లెఖ్ఖజెయ్యకుండా పరు గెత్తుకొస్తున్నాడు రామారావు.

"ఈ రోజే కదమ్మా నాన్న వొచ్చేది. నాకు కాళ్ళుపోయాయనిరాశావుత్తరంలో మర్చిపోకుండా ?" తనకు కాళ్ళు పోయా యని తెలిస్తే తండ్రి తప్పకుండా పరు గెత్తుకొస్తాడని వాడి నమ్మకం.

"ఈ రోజు వొస్తున్నట్లు రాశారుగా ! తప్పకుండా వస్తారులే పడుకో !" - అంది చంద్రమ్మ గిరి తల నిమిరి.




ఏడేళ్ళ కిందట పోస్టుమాస్టరుగా ఆ వూరొచ్చాడు రామారావు. వదో తరగతి తప్పి లేడిపిల్లలా గంతులేస్తున్న చంద్ర మ్మపై వల పన్నాడు. మచ్చిక చేసుకుని మాటల్లోకి దింపాడు. చంద్రమ్మ దిగజారి పోవడానికి యింకా యెక్కువరోజులు పట్టలేదు.

ఏటిగట్టున గూడెంలోని వాళ్ళని వుంచు కోవడం వూళ్ళో వాళ్ళకి పరిపాటే కావ డంతో రామారావు చంద్రమ్మను లోబరచు కున్నా యెవ్వరూ పట్టించుకోలేదు.

రామారావు తనని పెళ్ళిచేసుకుంటా డని గట్టి నమ్మకం చంద్రమ్మకి. కోట య్యకి ఆ విషయం చెప్పినప్పుడు. కూతుర్నే మందలించాడు. పెళ్ళి విషయం అతని వొద్ద తీసుకురావద్దని గట్టిగా చెప్పేడు

మూడేళ్ళు చంద్రమ్మని మురిపించి మరో వూరికి ట్రాన్స్ఫరై వెళ్ళిపోయేడు

రామారావు. చంద్రమ్మతో చిన్నప్పటి నుంచి కలసిమెలిసి తిరిగిన వీరయ్య చంద్రమ్మను పెళ్ళి చేసుకుంటానని ముందుకొచ్చాడు. చంద్రమ్మ రామారావుతో తిరగడం అతనికి తెలుసు.

చంద్రమ్మ వొప్పుకోలేదు. తన జీవితం రామరావుతోనే ముడిపడి వుందనుకుంది. అతను తన కన్యాయం చెయ్యడనుకుంది.

రామారావు పెళ్ళి చేసుకున్నాడని తెలిసినా, అతనితో సంబంధం తేలిగ్గా తెంచుకోలేకపోయింది.

రోజులు గడుస్తున్నకొద్దీ రాకపోకలు తగ్గించేసేడు.

చంద్రమ్మ పిల్లలకు తండ్రి వొచ్చినప్పుడు రొయ్యల వేపుడు, చేపల పులుసు, బెల్లంతో పరమాన్నం చేసేది. తండ్రితెచ్చిన కొత్త బట్టలేసుకుని గూడెంలో గంతులేస్తుంటే వాళ్ళకెంతో ఆనందంగా వుండేది.

"అమ్మా! నాన్నొస్తున్నాడే" పెద్దగా అరుస్తూ యింట్లోకి వచ్చింది నాలుగేళ్ళ శాంత.

చింపిరి జుట్టు గుంటకళ్ళు, మొహానికి కృత్రిమంగా అతికించినట్లు వుండే చిన్న ముక్కు, బానపొట్ట, సన్నటి కాళ్ళు - పోలియో, క్షయ, పాండురోగం కలిసి కట్టుగా ఆ చిన్న పిల్ల మీద యుద్ధం ప్రకటించినట్లుగా కనిపిస్తుందా పిల్ల.




నప్పుడే పండుగ. తండ్రివొస్తే ఎంతో సంబరంగా వుంటుంది. పచ్చడి మెతుకులు తినేవాళ్ళకి, రామారావు యింట్లో

తండ్రి వొస్తున్నాడని తెలిసి జీరో వోల్టు బల్బులా వున్న మొహం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగిపోయింది. పుచ్చిపోయిన గింజలా వుండే శాంత మొహం కూడా పున్నమి చంద్రునిలా మారింది.

ములక్కాడలా సన్నగావున్న రామా

డైరెక్టు నవల వెలువడింది




రు. 12-00 M. O. చేయండి. పోస్టు ఖర్చుకు V. P. P. పెడతాము.

అరుణా పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ....వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిలు వస్త్రముల షోరూమ్
... హాస్పిటల్ రోడ్డు,
గవర్నరుపేట.... విజయవాడ-2.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టుద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫీలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.

రావు పాకలోకి దూసుకువచ్చేడు. అతని రెండు చేతుల్లో రెండు సంచు లున్నాయి. సన్న జాజి పూలు పొట్లంలోనుంచి బయటకొచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. కొడుకు పరిస్థితి అలా వుండగా పూలు తెచ్చిన రామారావుని చూడగానే మొహం చిట్లించుకుంది.

గిరి దృష్టి తండ్రి తెచ్చిన సంచుల పైనేవుంది. కాళ్ళు వున్నట్లయితే సంచులపై కలయబడేవాడే! శాంత సంచుల వైపు చూస్తూ నిలబడిందేగాని తండ్రి దగ్గరకు రావాలంటే బెరకు. మట్టిగోడకు ఆనుకుని నిలబడింది.

తను తెచ్చిన సంచులు గోడవారను వుంచి గిరి పడుకున్న మంచం మీద కూర్చున్నాడు. గిరి కాళ్ళను పరిశీలనగా చూశాడు. సగం కోసిన సొరకాయల్లా తెల్లటి బ్యాండేజీలతో వేళ్ళాడుతున్నాయి. గిరిని తన వొళ్ళో కూర్చోబెట్టుకున్నాడు రాజసింహాసనం మీద కూర్చున్న రాజకుమారుడిలా గోడకు ఆనుకుని నిలబడ్డ చెల్లెలువైపు తీవిగా చూశాడు.

రామారావు పోస్టాఫీసు సంగతులు, ఇంటి దగ్గర విషయాలు వసపిట్టలా చెబుతూనే వున్నాడు.

చంద్రమ్మ మౌనంగా వింటూవున్నది.

"నాన్నా! నన్ను కూడా బెజవాడ తీసుకెళ్ళవూ" తండ్రి మాటలకు అడ్డొస్తూ గోముగా అడిగాడు గిరి.

"అలాగేలే" అన్నాడు రామారావు.

ఆడుకోవడానికి చందమామను తీసుకు రమ్మన్నట్లుగా వుంది వాడి ప్రశ్న.... అలాగేనని జవాబిస్తే తనకొచ్చిన నష్టమేముంది. రాజకీయ నాయకులు ఎన్ని హామీలు యివ్వడంలేదు. అవన్నీ నెరవేరుస్తున్నారా? తనని పెళ్ళి చేసుకొమ్మని చంద్రమ్మ మొదట్లో గొడవచేసింది. "అలాగేలే" అన్నాడు తను.

సంచులలోని తినుబండారాలు, ఆటవస్తువులు పిల్లలకు తీసి యిచ్చాడు.

రామారావు మాటలు నిజంకావని చంద్రమ్మకు తెలుసు. తన సంసారం గూర్చి ఏవేవో అతనొచ్చినప్పుడు చెప్పాలనుకుంటుంది. కానీ అతన్ని చూడగానే గొంతు పూడుకుపోతుంది. అతను చెప్పినదానికల్లా తలూపుతుంది.

మొదటిసారి పోస్టాఫీసు వెనుకగదిలో వూడుస్తున్న తనని వాడేసుకున్నప్పుడు రామారావును వారించలేకపోయింది. తనను పెళ్ళి చేసుకుంటానని మాట యిచ్చి, మరొకర్తెను పెళ్ళి చేసుకున్నప్పుడు అతన్ని ఏమనలేకపోయింది. అతనితో తనకున్న ఏడేళ్ళ పరిచయంలో ఏడుసార్లు మాట్లాడి వుంటుందేమో....!

కాయకష్టం చేసి పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటున్నా. ఎప్పుడో సంవత్సరానికి రెండు, మూడు సార్లు యింటికి వచ్చే తండ్రి మీద వాళ్ళకెందుకంత మక్కువో అర్థం కాలేదామెకు.

మౌనంగా తనలో తానే మధనపడింది. మరోక్షణంలో తన బాధంతా మర్చిపోయి అతనికి వేడినీళ్ళు పెట్టడానికి ఉద్యుక్తురాలైంది. సంవత్సరంలో ఏ రెండు, మూడు సార్లో కన్పించే ఆ మిణుగురు వెలుగుకు దూరంగా వుండలేదామె.

పళ్ళెంలో వేడివేడి అన్నం, రొయ్యల వేపుడు, ములక్కాయలువేసిన పప్పుచారు కన్పించేసరికి పిల్లలకు ప్రాణాలు లేచొచ్చాయి. మజ్జిగన్నంలోకి రామారావు తెచ్చిన అరటి పళ్ళు వేసింది.

కడుపునిండా అన్నం తినడంతో వొళ్ళు మరిచి నిద్రపోయేరు పిల్లలు.

రాత్రి తొమ్మిదయ్యాక పిల్లలను ఎత్తుకెళ్ళి పాకబయట పంచలో పడుకోబెట్టాడు రామారావు చంద్రమ్మ వారించబోయింది.

"బయట చలి యెక్కువగా వుంది. ఇక్కడే పడుకోబెడితే బావుండేది" అంది చంద్రమ్మ.

"నువ్వు నోరు మూసుకో! మనమధ్య వాళ్ళెందుకు అడ్డం" కరుగ్గా మాట్లాడేడు.

చంద్రమ్మ తలలో సన్నజాజులు తురిమి, మంచం దగ్గరకు తీసుకెళ్ళాడు. ఆమెకువూపిరాడకుండా కరుచుకుపోయేడు.

ఓ ఐదునిముషాలు గడిచేక పిల్లల దగ్గరకెళ్ళి పడుకుంటానంది. ఆమెను చేతులతో నొక్కిపట్టి కదలనివ్వలేదు.

అర్జెంటు పనుందని పిల్లలు లేవకముందే లేచి వెళ్ళిపోయేడు రామారావు.

* * *

నెల రోజులునుంచి శాంతకి జ్వరం. మూసిన కన్ను తెరవడం లేదు. వొకటే దగ్గు. దగ్గు వొచ్చినప్పుడల్లా మెలికలు తిరిగేది. రాత్రిళ్ళు చెమటలు పట్టేవి.

ఆచార్లుగారింట్లో వొళ్ళు దంచి, హోమియోపతి మాత్రలు తెచ్చివేసినా జ్వరం తగ్గకపోయేసరికి చంద్రమ్మకు ఆదుర్దా హెచ్చింది. రామారావుకు ఉత్తరం వ్రాసింది.

శాంత శరీరాన్ని నానా యిబ్బందిపెట్టి చివరకు దూరంగా వెళ్ళిపోయింది ప్రాణం.

చంద్రమ్మ బావురుమంది.

గిరిమాత్రం శాంత పోయే ప్రాణంతో గిలగిలా కొట్టుకుంటున్నప్పుడల్లా చెల్లెలు

చనిపోతే బాగుండుననుకునేవాడు. చెల్లెలు చనిపోతే తండ్రి తప్పకుండా వస్తాడని వాడి నమ్మకం. మామూలుగా అయితే తండ్రిని రమ్మని అమ్మ ఉత్తరం రాసినా నాన్న రాడు.

తన కాలు విరిగినప్పుడు వచ్చాడుగదా అంతకు మునుపు గాలివానకి పూరిపాక ఒకపక్కకి వొరిగినప్పుడుకూడావచ్చాడు. చెల్లెలు చనిపోతే నాన్న తప్పకుండా వస్తాడు.... జిలేబీ తెస్తాడు. ఆడుకోవడానికి ఆటవస్తువులు తెస్తాడు. కొత్త గుడ్డలు తెస్తాడు. నాన్నవస్తే ఎంత బాగుంటుంది.

వాడు అనుకున్నట్లే జరిగింది.

శాంత చనిపోయిన మూడో రోజు వచ్చేడు రామారావు.

తండ్రి చేతుల్లోని సంచులు చూడగానే గిరికి ఏనుగు ఎక్కినంత సంబరమేసింది. ప్రాణాలు లేచొచ్చాయి.

చేతులతో దేకుతూ తండ్రి కాళ్ళకు చుట్టుకుపోయేడు.

సన్నజాజుల పొట్లం చంద్రమ్మ చేతుల్లో పెడుతున్న రామారావును చూడగానే ఆమెకు వొళ్ళు మండింది.

పొట్లం విసిరి నేలకేసి కొట్టింది.

ఆమె కళ్ళనుంచి జలపాతంలా కన్నీళ్లు చెక్కిళ్ళపై జారుతున్నాయి.

అప్పటికిగాని శాంత చనిపోయిన విషయం గుర్తుకు రాలేదు రామారావుకు.

"శాంత యెందుకు చనిపోయింది?" పరాయివాడి పలకరింపులా వుందతని ప్రశ్న.

ఆమె ఏదో చెప్పబోయింది. కంఠం రుద్ధమైంది. జవాబివ్వగల మనస్థితిలో లేదామె.

రామారావు తను తెచ్చిన వస్తువులు, గిరిని వొడిలో కూర్చోబెట్టుకుని ముందు పరిచేడు.

వాడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

చెక్క బొంగరానికి తాడు కట్టడానికి నిమగ్నమయ్యాడు.

చంద్రమ్మను వోదార్చడానికి ఎటువంటి ప్రయత్నంచెయ్యలేదు రామారావు. ఆమెవంకే చూస్తూ మౌనంగా కూర్చున్నాడు.

ఆమె పమిటచెంగుతో కన్నీళ్ళు తుడుచుకుని, అతనికి వేడినీళ్ళుపెట్టే ప్రయత్నంలో మునిగిపోయింది.

రాత్రి గిరి నిద్రపోయేక వాడిని తీసుకెళ్ళి బయట మంచంపై పడుకోబెట్టాడు.

అతను తడికె తలుపుతాడుతో బిగిస్తుంటే, అప్పటివరకూ గుండెల్లో అదిమి





అన్ని రకముల
కాలిక్యులేటర్లు:
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

* ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు కలదు.





నూతనయవ్వనంపొందండి. సంతానవంతులుకండి! చర్మవ్యాధులనుండివిముక్తులుకండి! హస్తప్రయోగమువలన కలుగునరములబలహీనత, శీఘ్రస్ఖలనము, అంగముచిన్నదిఅగుట, అవసరకాలమందుఅసంతృప్తి, సంతానములేకపోవుట, సమస్తచర్మవ్యాధులకుఅద్భుత చికిత్స. పోస్టుద్వారాచికిత్సకలదు. ప్రతిఆదివారంభీమవరం షణ్ముఖలాడ్జినందు ఉ॥9నుండిసా॥6-30వరకుక్యాంపుకలదు.

SHAH

డా॥ డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్
సెక్సుస్పెషలిస్టు
పార్కురోడ్, గుడివాడ-521301, ఫోన్ 522 & 540



Grams : "PADMATYPE" Phone : 512

**Sri Venkateswara Technical Agriculture Training College**

**Post Box No : 30, CHILAKALURIPET-522 616, GUNTUR Dt.**

S. S. C., INTER విద్యార్థులారా!

ఫెయిలైన సబ్జక్టులలో ఉచిత శిక్షణ

1981 జూలైలో కాని, మరి ఏ సంవత్సరంలోనైన S.S.C., Inter ఫెయిలైన విద్యార్థిని విద్యార్థులకును మరియు 7th Class నుండి Degree వరకు ఏ ఒక్కరు ఏ సంవత్సరములోనైనను పూర్తి చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న నిరుద్యోగ విద్యార్థులకును ఈ క్రింది ప్రభుత్వ ఉద్యోగములలో నియమింపబడుటకు అగ్రికల్చర్ కోర్సునందు 3 నెలలు శిక్షణ ఇవ్వబడు చున్నది. ఉద్యోగములు 1) Field Man 2) Field Asst 3) Tech Asst 4) Sub Asst ప్రస్తుతము S. S. C. Inter ఫెయిలైన విద్యార్థులకు ఆయా సబ్జక్టులలో ఉచిత శిక్షణతోపాటు, భోజన వసతులు కల్పించుటను. ప్రతి నెల ప్రత్యేకమైన మెరిట్ స్కాలర్ షిప్స్ ఇవ్వబడును. స్త్రీలకు ప్రత్యేకమైన హాస్టలు కలదు. Postal ద్వారా కూడా శిక్షణ ఇవ్వబడును. పై ప్రభుత్వ ఉద్యోగములు చేయదలచిన విద్యార్థిని విద్యార్థులు పై మా అడ్రసుకు 10 రోజులలోగా రు. 4/- M O ద్వారా పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టసును పొందవచ్చును.

—ప్రిన్సిపాల్.

## సినీ తారలు

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు 5 రూ. పయన్స్టార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫొటోల సెట్టు 6 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసులు (ఫోను నంబర్లతో సహా) గల పుస్తకం 2 రూ. ఎం.ఓ. చేయండి!

వై. కె. మూర్తి
దాసరివారివీధి. విజయవాడ-2



## తెలుగు పుస్తకాలు

కాశీరామేశ్వర మజిలీ కథలు రు. 15/-
గృహ వైద్యదీపిక 280 రోగాలకి రు. 10/-
కొక్కోకము (కామసూత్రాలు) రు. 10/-
అనుభవవైద్యం అన్నిరోగాలకి రు. 20/-
వర్తక మర్మాలు (కుటీర పరిశ్రమలు) రు. 15/-
టైలరింగ్ బుక్ (బొమ్మలతో) రు. 15/-
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

ఉషా బుక్ సెంటర్,
గాంధీనగర్. తాడేపల్లిగూడెం-1 (A.P.)



జౌలిమ్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరుకును
ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)




డా॥ పి. వి. కె. రావ్. B. A..
వైద్యవిద్వాన్, వైద్యాచార్య. సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700. 1010


పెట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకు వొచ్చిందామెకు.

భోరుమని ఏడ్చింది.

చంద్రమ్మ నోరుమూసి మంచం దగ్గరకు లాక్కెళ్ళాడు. ఆకలిగొన్న పులిలా తనమీద పడుతున్న అతన్ని చూసి ప్రాణం లేని బక్క ఆవులా చలన రహితంగా వుండిపోయింది.

ఇంటి కప్పువైపు చూస్తుంటే చీకట్లో మిణుకుమిణుకుమంటూ అటూ, ఇటూ తిరుగుతున్న మిణుగురుకన్పించిందామెకు.

కట్టెలా బిగుసుకుపోయిన ఆమె శరీరం తనకు తగులుతున్నప్పుడు మొదటిసారిగా అతనికి ఆమె శరీరంపై అసహ్యమేసింది. "డబ్బు ఖర్చుబెడితే ఈ మాత్రం సుఖం ఊర్వశి థియేటర్ వెనుక దొరకదా" అనుకున్నాడు మనస్సులో.

అల్లకల్లోలంగా వున్న సముద్రంలో రెండు నిముషాలు ఈతగొట్టి వొగరుస్తూ వొడ్డుకు చేరినవాడిలా ఆమెను పక్కకు తోసి పడుకున్నాడు.

పాకలోనుంచి ఆమె బయటకు వచ్చేసింది పిల్లవాడి దగ్గర పడుకుందామని.... అతను అభ్యంతరం పెట్టలేదు.

బయటంతా పిండార బోసినట్లువెన్నెల. ఇంటిలోపల కన్పించిన మిణుగురు కాంతికి. బయట వెన్నెలకు పోల్చుకుంది.

గుమ్మడిపాదులా ఆలోచనలు బుర్రలో అల్లుకో సాగాయి.

వీరయ్య తననెంతగా ప్రేమించేడు.... చిన్నప్పటినుంచి తనచుట్టూ తిరిగేవాడు. ఏది కావాలన్నాతెచ్చిపెట్టేవాడు. పదో తరగతి చదివేటప్పుడుకూడా కూలి పనులు చేసుకునే అతనిని చనువుతో పల్కరించేది. పదహారేళ్ళు వచ్చేసరికి తనలో ఏదో మార్పు వచ్చేసింది. అతనితోవున్న పన్నెండేళ్ళ స్నేహం మరుగునపడింది. అతని కాకి నలుపు శరీరాన్ని అసహ్యంచుకుంది. కొత్తగా అతను ఏదో వికృతరూపిగా కన్పించేడు. ప్యాంటు. షర్ట్‌లో పచ్చగా మెరిసిపోతున్న పోస్టుమాష్టరు రామారావుముందు నల్లగా నీరుకావి పంచె. ముతకచొక్కాలో వీరయ్య వికృతంగాకన్పించేడు. రామారావుతో జీవితాన్ని పంచుకుంది తను.... రామారావుకు పెళ్ళయిందని తెలిసినతర్వాత వీరయ్య మళ్ళీ వచ్చాడు తన దగ్గరకి. పెళ్ళి చేసుకుంటానన్నాడు. యింకా రామారావు మైకం వదలక వీరయ్య మాటలను తోసిపుచ్చింది.

మిణుగురు మెరుపులకు మురిసిపోయి పాల వెన్నెలకు దూరమయింది.... తను! ఆ మిణుగురు పురుగు మిగిల్చిన సమస్యలను మోస్తూంది భారంగా!

